LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# *మ్యూకోర్‌మైకోసిస్ ద బ్లాక్ ఫంగస్ : యుద్ధంలో మరో యుద్ధం*

## కోవిడ్-19 ఇన్‌ఫెక్షన్‌తో పాటుగా రావొచ్చు లేదా ఆ వ్యాధి నుంచి కోలుకునే తొలినాళ్లలో కూడా రావొచ్చు

## ఇప్పటికే మధుమేహం కలిగిన మరియు మధుమేహం నియంత్రణలో లేని రోగులకు మ్యూకోర్‌మైకోసిస్ సోకేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి.

*అవగాహన పెంచుకోండి. అప్రమత్తంగా వ్యవహరించండి*

కోవిడ్-19 వైరల్ ఇన్‌ఫెక్షన్ అత్యధిక స్థాయిలో మరణాలకు, ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతుంది. ఇప్పుడు భారతదేశంలో కనిపిస్తోన్న కోవిడ్-19 సెకండ్ వేవ్ తీవ్రతతో పాటుగానే అసాధారణ ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. బ్లాక్ ఫంగస్‌గా అత్యంత ప్రాచుర్యం పొందిన ఈ ఫంగల్ ఇన్‌ఫెక్షన్ శాస్త్రీయ నామం మ్యూకోర్‌మైకోసిస్. మట్టి, నీరు మరియు గాలిలో సర్వత్రా వ్యాపించి ఉన్న మ్యుకోర్ గా పిలువబడే ఫంగస్ కారణంగా ఇది సంభవిస్తుంది.

*కోవిడ్-19 కేసులలో అకస్మాత్తుగా మ్యూకోర్‌మైకోసిస్ ఎందుకు పెరుగుతుంది?*

కోవిడ్-19 ఇన్‌ఫెక్షన్‌తో పాటుగా ఏకకాలంలో లేదంటే ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్న తొలి దశలో బ్లాక్ ఫంగస్ లేదా మ్యూకోర్‌మైకోసిస్ రావొచ్చు. ఇది సైనసెస్, కళ్లు , మెదడుపై ప్రభావం చూపుతుంది. ఆఖరకు ఆరోగ్యవంతమైన వ్యక్తుల నోటిలో మరియు శ్వాస నాళాల వద్ద మ్యూకోర్ ఉన్నప్పటికీ ఆరోగ్యవంతమైన , చెక్కుచెదరని రోగ నిరోధక వ్యవస్థ కలిగిన చోట ఇది ఇన్‌ఫెక్షన్‌గా మారదు. సాధారణంగా, ఈ ఇన్‌ఫెక్షన్ అనియంత్రిత మధుమేహం కలిగిన రోగులు, క్యాన్సర్ కీమోథెరపీ తీసుకుంటున్న రోగులు లేదంటే దీర్ఘకాలం పాటు స్టెరాయిడ్ చికిత్స పొందుతున్న, అవయవ మార్పిడి చేయించుకున్న రోగులు, తీవ్ర గాయాల బారిన పడిన వారిలో అధికంగా వచ్చేందుకు అవకాశాలున్నాయి.

కోవిడ్-19 వైరస్ కారణంగా శరీరంలో లింపోసైట్ (తెల్ల రక్త కణాలు) స్థాయి తగ్గుతుంది. అంటువ్యాధులపై పోరాడే శరీరంలోని తొలి రక్షణ కవచాలు తెల్లరక్తకణాలు. ఇవి విఫలమైనప్పుడు మ్యూకోర్, శరీరంపై దాడి చేయడంతో పాటుగా శరీర కణాలలో విస్తరిస్తుంది.ప్రస్తుత కోవిడ్ నిర్వహణ మార్గదర్శకాలు అవసరం. కానీ ఊపిరితిత్తులు తీవ్రంగా ప్రభావితమైన రోగులలో అత్యధిక మోతాదు కలిగిన స్టెరాయిడ్స్ వినియోగించడం చేస్తున్నారు. కోవిడ్ సంబంధిత నష్టాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడటంలో భాగంగా ఈ తరహా అధిక మోతాదు కలిగిన స్టెరాయిడ్స్‌ను వినియోగించడం వల్ల శరీర రోగ నిరోధక యంత్రాగాలు ప్రభావం

అణిచివేయడం జరుగుతుంది. ఈ కారణం చేత మన శరీరం ఈ బ్లాక్ ఫంగస్ యొక్క ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశమూ కలుగుతుంది.

ఇమ్యునోమాడ్యులేటర్స్‌గా పిలువబడే కొన్ని రకాల డ్రగ్స్‌ను తీవ్రమైన కోవిడ్-19 కేసుల చికిత్స కోసం వినియోగిస్తుంటారు. ఈ కారణం చేత రోగ నిరోధక శక్తి తగ్గడమూ సంభవించవచ్చు. సుదీర్ఘకాలం పాటు ఆక్సిజన్ ఇన్‌హాలేషన్ కలిగిన ఐసీయు రోగులలో ఆక్సిజన్ మాస్క్ పరిశుభ్రత తగ్గే అవకాశాలూ ఉన్నాయి. ఒకవేళ రోగికి ముందుగానే అనియంత్రిత మధుమేహం ఉన్నట్లయితే, అతను/ఆమెలో మ్యూకోర్‌మైకోసిస్ అభివృద్ధి చెందేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి.

సెకండ్ వేవ్ తీవ్రత మరింత అధికంగా ఉన్నవేళ, అధిక శాతం మంది రోగులకు స్టెరాయిడ్స్ మరియు ఆక్సిజన్‌నందిస్తున్నారు. ఈ కారణం చేతనే బ్లాక్ ఫంగస్ కేసులూ పెరుగుతున్నాయి.

*సాధారణ లక్షణాలు ఏమిటి ?*

- ఎలాంటిదైనా ముఖంలో నొప్పి
- సైనసెస్ (దవడ ఎముకలు) వద్ద నొప్పి
- ముక్కు దిబ్బడ
- ముక్కులోనుంచి రక్తపు మరకలతో లేదంటే నల్లగా ద్రవాలు రావడం
- పై కనురెప్ప వాలిపోవడం
- కళ్లు అసాధారణంగా ఉబ్బడం
- కనుగుడ్లు కదలికలు పరిమితంగా ఉండటం
- కనుగుడ్లు అకస్మాత్తుగా ఎర్రగా మారడం మరియు విపరీతమైన వాపు
- కంటిచూపు అకస్మాత్తుగా తగ్గడం
- అంగిలిపై నల్లటిమరకలు లేదంటే దంతాల నొప్పి

ఒకవేళ పైన పేర్కొనబడిన ఏవైనా లక్షణాలను రోగి అనుభవిస్తుంటే, వారు తక్షణమే కంటి చికిత్సా నిపుణులను మరీ ముఖ్యంగా ఆక్యులోప్లాస్టీ స్పెషలిస్ట్‌ను సంప్రదించడం చేయాలి. ప్రత్యామ్నాయంగా ఓ ఈఎన్‌టీ సర్జన్‌ను సైతం సంప్రదించవచ్చు. ఒకవేళ రోగి ఐసోలేషన్‌లో ఉన్నా లేదంటే ఆస్పత్రిలో చేరి ఉన్నా టెలి కన్సల్టేషన్ కూడా పొందవచ్చు.

*అందుబాటులో ఉన్న చికిత్స ఏమిటి?*

తీవ్రమైన అనారోగ్యం మరియు మరణానికి దారి తీసే ప్రమాదకరమైన ఇన్‌ఫెక్షన్ మ్యూకోర్‌మైకోసిస్. షుగర్ లెవల్స్‌ను పరీక్షించేందుకు తరచుగా రక్తపు పరీక్షలు చేయించడం, నాజల్ స్వాబ్స్ మరియు ఎంఆర్ఐ స్కాన్ వంటివి సాధారణంగా మ్యుకోర్ ఇన్‌ఫెక్షన్ ఉనికి మరియు పరిధిని తెలుసుకోవడానికి చేస్తుంటారు.

తొలిదశ మరియు స్థానిక ఇన్‌ఫెక్షన్స్‌ను ఇంట్రావీనస్ మరియు లోకల్ యాంటీ ఫంగల్ ఇంజెక్షన్స్ అందించడం ద్వారా చికిత్సనందించి అనంతరం సుదీర్ఘకాలం పాటు నోటి ద్వారా తీసుకునే యాంటీ ఫంగల్ ఔషదాలు అందిస్తారు. తీవ్ర స్థాయిలో వ్యాప్తి చెందిన ఇన్‌ఫెక్షన్స్‌కు దవడ ఎముకల యొక్క లోపలి భాగంలో ఇన్‌ఫెక్షన్ తొలగించేందుకు సైనస్ సర్జరీ చేయడం మరియు కంటి వెనుక భాగంలో ఇంజెక్షన్లు చేయడం చేయాల్సి ఉంటుంది. దురదృష్టవశాత్తు ఈ తరహా చాలా వరకూ కేసులలో ఇన్‌ఫెక్షన్ నియంత్రించేందుకు మరియు మరణాలను నివారించేందుకు మొత్తం కనుగుడ్డునే తొలగించవలసి రావొచ్చు.

*జాగ్రత్తలు*

మ్యూకోర్‌మైకోసిస్ బారిన పడే అవకాశాలను తగ్గించుకునేందుకు, రోగులు తమకు చికిత్సనందిస్తున్న ఫిజీషియన్లను సంప్రదించడంతో పాటుగా కోవిడ్-19 చికిత్ససమయంలో మాత్రమేగాక ఆ తరువాత కూడా బ్లడ్ షుగర్ నియంత్రించుకునేందుకు ప్రయత్నించాలి. మీ ఫిజీషియన్ మీకు నిర్ధిష్టమైన చికిత్స ప్రణాళిక చేయక మునుపే మీకున్న అనారోగ్య సమస్యలన్నీ వారికి తెలియజేయాలి. మరీ ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు మొదలైనవి. కోవిడ్-19 ఇన్‌ఫెక్షన్ ఉన్న సమయంలో స్టెరాయిడ్స్‌ను అవసరమైన మేరకు మాత్రమే వాడాలి. అంటే శాచురేషన్ 94 కు కన్నా తక్కువగా ఉన్నప్పుడు, అది కూడా బ్లడ్ షుగర్‌ను పర్యవేక్షిస్తూనే అది పెరుగుతున్నప్పుడు తగినట్లుగా చికిత్సనందించే నిష్ణాతుల సమక్షంలో వినియోగించాలి. హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నవారు స్టెరాయిడ్స్‌ను వాడే అవసరం సాధారణంగా ఉండదు. ఆక్సిజన్ మాస్కుల పరిశుభ్రత మరియు హ్యుమిడిఫయర్ల పరిశుభ్రతను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంది.ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవడం, ఒత్తిడిని దరి చేరనీయక పోవడం, కోవిడ్ నివారణ మార్గదర్శకాలను అనుసరించడం చేయాలి. ఈ చిన్న అంశాలు ఈ ఫంగస్ బారిన పడకుండా ఉండేందుకు సహాయపడవచ్చు!

– డాక్టర్ తర్జానీ వివేక్ దవే

సీనియర్ ఆప్తమాలజిస్ట్–ఆక్యులోప్లాస్టీ స్పెషలిస్ట్

ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్

మొబైల్ : 91 76808 49900; *Email:* [tarjani@lvpei.org](mailto:tarjani@lvpei.org)

*Profile brief:* [https://www.lvpei.org/view_doctor/dr-tarjani-vivek-dave](https://www.lvpei.org/view_doctor/dr-tarjani-vivek-dave)

---